నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 15 జనవరి 2023



ముళ్ల చెట్లను తొలగింపు

నవతెలంగాణ - రాజాపూర్

సాయం అందించిన అభిమన్యు రెడ్డి ఈద్గాన్ పల్లి బిడ్జీ దగ్గర రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లు ఉండడంతో బాటసారులకు వెళ్ళే వారికి ప్రయాణికులకు ప్రమాదకరంగా ఉన్నాయి.ఈ విషయం అభిమన్యు రెడ్డి కి తెలిపారు.హామీ ఇచ్చి వెంటనే పనులు ప్రారంభించారు.బీఆర్ఎస్ పార్టీ చించోడ్ అభిమన్యు రెడ్డిగారి సహకారంతో అక్కడ ఉన్న ముండ్ల చెట్లను రోడ్డుకు ఇరువైపులా తొలగించారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, అభిమన్యు యువసేన సభ్యులు రామని రాఘవేందర్,మల్లేష్,రాము,తదితరులు పాల్గొన్నారు.

నేడే ముగ్గుల పోటీలు



మిడ్జిల్ : ఐద్వా మాజీ జిల్లా కార్యదర్శి మాజీ సర్పంచి అరుణ జ్ఞాపకార్థకంగా ఐద్వా, రైతు సంఘం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని అరుణ సొంత గ్రామంలో వాడియాలలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, రైతు సంఘం నాయకులు గడ్డల మధు, జంగయ్య, కృష్ణయ్య, కుటుంబ సభ్యులు సృజన్ చక్రవర్తి, డాక్టర్ సుదీప్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాడియాల గ్రామంలో ఉన్న మహిళా సంఘ సభ్యులు, మరియు మహిళా విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి సాయంత్రం బహుమతులను అందజేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

జడ్చర్ల మున్సిపాలిటీలో

ఎవరికి వారే..!

- చైర్మన్, కమిషనర్ ల దారి వేరు
- అవినీతి రాజ్యమేలుతుందని అంటున్న కౌన్సిలర్లు

జడ్చర్ల మున్సిపాలిటీలో ఎవరి తీరు వారిదే ఎవరు దారి వారిదే అన్న చందంగా మారింది. స్థానిక చైర్మన్ మున్సిపల్ కమిషనర్ల తీరుతో తామంతా విసుగెత్తుతున్నామని ఆరోపిస్తూ అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు నిరసనకు దిగడంతో పాలకవర్గంలో ఉన్న విభేదాలు బయటపడ్డాయి.



జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయం

నవతెలంగాణ-జడ్చర్ల

జడ్చర్ల మున్సిపాలిటీలో ఎవరి తీరు వారిదే ఎవరు దారి వారిదే అన్న చందంగా మారింది. స్థానిక చైర్మన్ మున్సిపల్ కమిషనర్ల తీరుతో తామంతా విసుగెత్తుతున్నామని ఆరోపిస్తూ అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు నిరసనకు దిగడంతో పాలకవర్గంలో ఉన్న విభేదాలు బయటపడ్డాయి. బుధవారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం సందర్భంగా అధికార పార్టీ చెందిన కౌన్సిలర్లు చైర్మన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ను కమిషనర్ మహమ్మద్ షేక్‌ను తమకు ఎజెండా నామమాత్రంగా అందజేయడంలో ఆంతర్యం ఏమిటని నిలదీయడంతో అసలు మున్సిపాలిటీలో ఏం జరుగుతుందని అందరికీ అనుమానాలు రేకెత్తుతున్నాయి. సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మూడు రోజుల ముందు సమాచారం ఇచ్చిన అందులో పట్టణంలో చేపడుతున్న పనుల గురించి చేపట్టవలసిన పనుల గురించి మున్సిపాలిటీ నిధుల గురించి ఎందుకు వివరించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు అంటే కేవలం జనరల్ బాడీ సమావేశానికి వచ్చి చప్పట్లు కొట్టి బిస్కెట్ తీసుకొని వెళ్లే వాళ్ళలా కనిపిస్తున్నామని కొందరు కౌన్సిలర్లు చైర్మన్ తో వాగ్వాదానికి దిగిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇదిలా ఉంటే కొందరు కౌన్సిలర్లు మాత్రం తాము గెలిచి ఏడాదిన్నర కావస్తున్న ఇంతవరకు తమ కాలనీలో ఒక్క అభివృద్ధి పనిని చేపట్టకపోవడం గమనార్హమని గుర్తు చేస్తున్నారు. మరికొందరు చైర్మన్ తమ తమ కాలనీలో పర్యటిస్తున్న కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదని ఇలాగే ఉంటే ప్రజలు కూడా తమను మరిచిపోతారని వాపోతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రజాక్షేత్రంలో ఎన్నికైన మహిళ ప్రతినిధుల భర్తలు పట్టణంలో అధికారం చెలాయిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అసలు మున్సిపాలిటీ నిధులను ఏం చేస్తున్నారని అటు కార్మికులకు ఇటు అభివృద్ధి పనులకు కాకుండా కేవలం బోర్ల మరమ్మత్తులు ఇతర పనులంటూ ఇష్టానుసారంగా వాడుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మున్సిపాలిటీలో జరుగుతున్న తీరుతనులను తెలుసుకొని కూడా మౌనం వహించడం వెనక ఆంతర్యం ఏమిటని కొందరు ప్రతిపక్ష కౌన్సిలర్లు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కలిగే చేసుకుని అధికార పార్టీ నాయకుల మధ్య సమన్వయం కుదరచకపోతే రెండు వర్గాలుగా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని మేధావులు పేర్కొంటున్నారు.



కమిషనర్, చైర్మన్ లతో వాగ్వివాదం చేస్తున్న కౌన్సిలర్లు (ఫైల్)



జనరల్ బాడీ సమావేశం బహిష్కరించి బయట కూర్చున్న కౌన్సిలర్లు (ఫైల్)

ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-గండీడ్

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ నుంచి 100కు పైగా కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సల్కర్ పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరారు.ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయి అన్నారు. పేదల సంక్షేమం కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిందన్నారు.కార్యక్రమంలో మండల జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు వెంకటేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జిన్నారం గోపాల్, గోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, రమేష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ అధ్యక్షులు ఆశిరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'యువకులు గెలుపు ఓటమలు సమానంగా తీసుకోవాలి '



నవతెలంగాణ-మిడ్జిల్

యువకులు గెలుపు ఓటమిలో సమా నంగా తీసుకోవాలని ఇప్పుడు ఓటమి చెందితే భవిష్యత్తులో గెలవడానికి కసితో సిద్ధం కావాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎల్లయ్య యాదవ్, కాంట్రాక్టర్ అమర్నాథ్ రెడ్డి ,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, నామిని శ్రీనివాసులు ,అన్నారు. శనివారం మండలంలోని వాడియాల, మల్లాపూర్, మసుగుండ్లపల్లి ,గ్రామాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి స్థానిక నాయకులతో కలిసి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు మున్ననూరు సర్పంచి కే జంగయ్య, ఉప సర్పంచ్ మండల అధ్యక్షులు మతిన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్, నాయకులు యాదయ్య, శంకర్, సుకుమార్, వెంకటయ్య, మంగలి నరసింహ, చంద్రయ్య గౌడ్ ,నిర్వాహకులు, లాలు, రామ్‌గౌడు, రమేష్, మంగలి రాము, వివిధ గ్రామాలకు చెందిన యువజన నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి అంటేనే ఆట.పాటలు



జడ్చర్ల : సంక్రాంతి పండగ అంటే పల్లెల్లో ప్రతిఒక్కరు ఎంతో ఉషారుగా ఆటపాటలతో జరుపుకునే పండుగ అని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం మండలంలోని స్టేషన్ తండా , లింగంపేట్ గ్రామాలలో క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ సమయ ంలో ఆడే క్రీడలు ఉత్సహంగా ఉండాలని అందరూ గెలుపు ఓటములు స్నేహ పూరితంగా తీసుకివాలని సూచించారు. కాగా గొల్లపల్లి స్టేషన్ తండాలో రాందాస్ స్వతగా క్రికెట్ పోటీలు నిర్వహించారు, మొదటి స్థానంలో నిలిచింది జట్టుకు 5000/-రూపాయలు రెండవ స్థానంలో నిలిచినా జట్టుకు 2500/-రూపాయల నగతు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాందాస్,పార్టీ అధ్యక్షులు శివలింగం, యాదయ్య. పురుషోత్తం,కొటేశే, లింగంపేట్ గ్రామంలో వెంకట్ రెడ్డి, జంగిరెడ్డి, రాజలింగం, వెంకటయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన క్రికెట్ క్రీడలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ- మిడ్జిల్

తెలంగాణ ప్రభుత్వం గ్రామ స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్య తీస్తుం దని ప్రతి గ్రామంలో కూడా క్రీడా ప్రాణాంగం ప్రభుత్వం ఏర్పాటు చేసిం దని అన్ని పండుగలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రాధాన్యతీస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొత్తూరు గ్రామంలో క్రికెట్ పోటీలను స్థానిక నాయకులు బాలు , ప్రతాప్ రెడ్డి సత్యం గుప్తతో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో క్రీడలు నిర్వహించడం ద్వారా యువకులలో కుల మతాలకతీతంగా చైతన్యం వస్తుందని తెలిపారు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో యువకులు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

' ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి '



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కొత్తఏడాదిలో ఈ ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వెంకటేష్ అన్నారు.శనివారం కడ్తాల్, ఆమన్‌గల్ వెల్దండ, కల్వకుర్తి, తలకొండపల్లి మండలాల పరిధిలో ప్రజలు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వెంకటేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వేదికలో ఆయన మాట్లాడుతూ... కొత్త ఏడాది సంక్రాంతి సందర్భంగా ఆయన కల్వకుర్తి నియోజకవర్గ విద్యార్థులు, యువత,మహిళలు,ఉద్యోగులు, మేధావులు కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారన్నారు. నూతన ఏడాదిలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన అకాంక్షించారు. మనుముందు నాకు మరింత సేవ చేసేలా శక్తిని ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్ధాలు దాటినా ఇంకా ప్రజలకు స్వేచ్ఛ సమానత్వాలు రాలేదని ఆయన అభిప్రాయ పడ్డారు. గ్రామంలో సీసీ రోడ్లు, విద్యాలయాలు, వైద్యంతో పాటు వీది బల్బులు వెలగాలన్నారు.ఇక కుటుంభంలో ఆరోగ్యం, నివాసం, ఉపాది, విద్య తధితర అంశాలు అందుబాటులోకి రావాలని ఆయన అకాంక్షించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా నేను సంపాదించిన దాంట్లో కొంత ప్రజలకు ఖర్చు పెడుతున్నానని మరింత సేవలు చేసేందుకు నాకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

ఆదర్శ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



గండీడ్ : మండల పరిధిలోని సల్కర్ పేట్ గ్రామంలో ఆదర్శ యువజన సంఘం నూతన క్యాలెండర్ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరి ంచారు. గ్రామాల్లో యువకులు యువజన సంఘాలు ఏర్పాటు చేసుకొని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎంపీటీసీ ఫోరమ్ మండల అధ్యక్షులు వెంకటేష్, గోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహాదేవుడికి రుద్రాభిషేకం

జడ్చర్ల : పట్టణంలోని భక్త మార్కండేయ దేవాలయంలో మహాశివుడికి శివ స్వాములు శనివారం రుద్రాభిషేకం, మృత్యుంజయ హోమం నిర్వహి ంచారు. బొడ్డ విజయకుమార్ గురుస్వామి ,ధ్యాసమోని కృష్ణయ్య గురు స్వా ముల ఆధ్వర్యంలో శివ స్వాముల సమక్షంలో చాలా ఘనంగా భజనలు ఉప దేశాలు చేశారు. శివ స్వాములు మండల దీక్ష సందర్భంగా శివ పూజ లను హోమాలను నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు తెలిపారు. కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా బాధిమి శివకుమార్, వి.శ్రీరామ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి క్రీడాకారుడు తమ నైపుణ్యతను ప్రదర్శించాలి



మిడ్జిల్ : ప్రతి క్రీడాకారుడు తమ నైపుణ్యతను ప్రదర్శించాలని,గ్రామీణ ప్రాంతాలలో ఉండే యువకుల నైపుణ్యతను వెలికితయడం కోసమే క్రికెట్ పోటీలను ప్రారంభించామని మాజీ సర్పంచి మమ్మద్ రఫీ, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కంచన్ పల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ లీగ్-2ను ఎంపీటీసీ శంకరయ్య, ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలతో యువ కులలో ఐక్యత పెరుగుతుందని, కులమతాలకతీతంగా స్నేహభావాలు కూడా పెరుగుతాయన్నారు. ప్రతి క్రీడాకారుడు కూడా తమ యొక్క నైపుణ్య తను ప్రదర్శించి ఆటలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి శేఖర్ ముదిరాజ్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు,కుమార్, యువకులు పాల్గొన్నారు.

అంతక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ- బాలానగర్

కృష్ణవేణి శుక్రవారం రాత్రి మరణించారు. శనివారం అంతక్రియల ఖర్చు ల నిమిత్తం బాలానగర్ మండలం ముదిరాజ్ సంఘం తరుపున రూ. 5వేలు పెద్దలు అందరు కలిసి సాయం చేశారు. బాలానగర్ ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు గుడిసెల యాదయ్య రూ.6వేల కృష్ణవేణి కుటుంబ సభ్యులకు అందజేసి వారి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.

' ప్రభుత్వమే ఉచితంగా మట్టిని సరఫరా చేయాలి '

నవతెలంగాణ- మిడ్జిల్

కుమ్మరి శాలువానులను కుండలు చేయడానికి ప్రభుత్వమే ఉచితంగా మట్టిని సరఫరా చేయాలని శాలివాహన సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసులు గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్లు ,ఎంపీపీ కాంతమ్మ బాలస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సెంట్ మేరీస్ పాఠశాల ప్రాంగణంలో శాలివాహన కుమ్మర సంఘం మిడ్జిల్ మండల నూతన క్యాలెండర్ ఎంపీపీ కాంతమ్మ బాలస్వామి స్థానిక ఎంపిటిసి సభ్యులు మహమ్మద్ గౌస్ పిఎసి వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుమార శాలి వాహనులు అందరూ ఏకతాటిపై ఉండాలని తమ హక్కుల కోసం పోరాటం జరపాలని 50 ఏళ్లు నిండిన ప్రతి కుమ్మరికి వృద్ధాప్య పెన్షన్ అందజేయాలన్నారు.ప్రతి గ్రామంలో కుమ్మరి కుండలు తయారుచేయుటకు కావ లసిన కుమ్మరి మట్టి కొరకు భూమిని అందించాలని తెలిపారు., ప్రభుత్వం అందించే డబుల్ బెడ్ రూం ఇండ్లల్లో కుమారులకు తగు ప్రాధా న్యతను చేకూర్చాలన్నారు.రాజకీయ పార్టీలు మా కులస్తులకు తగు అవకాశాలు కల్పించాలన్నారు, కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు గౌస్ ,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వెంకటేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు కె.యాదయ్య ,మండల ఉపాధ్యక్షులు లింగం, నాగరాజు,ఈశ్వరయ్య ,కోశాధికారి రవీందర్ , గౌరవ సలహా దారులు ఆంజనేయులు,సత్యనారాయణ, వెంకటయ్య, తిరుపతయ్య , ఉద్యోగ విభాగ అధ్యక్షుడు మహేష్,కార్యదర్శులు వినోద్,నరేష్,ఇస్తరి ప్రచార కార్యదర్శి ఉమేష్ ,సోషల్ మీడియా కార్యదర్శి శ్రీనివాసులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆచారాలు, సంస్కృతిని కాపాడుకోవాలి

- రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు
- పతంగుల పండుగలో మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మన పూర్వీకుల నుండి మనకు వచ్చిన ఆచారాలు , సాంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన పతంగుల పండుగను మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్సాహంగా పతంగులు, ఆకాశ దీపాలను ఎగురవేశారు. గాలిపటాలు ఎగరవేస్తున్న చిన్నారుల వద్దకు వెళ్లి వాళ్లను ఉత్సాహపరిచారు. పతంగుల సందడిని తిలకించేందుకు వీల్ చైర్ లో వచ్చిన మహమ్మద్ హలీం అనే దివ్యాంగుడి దగ్గరకు వెళ్లి ఆయన చేత గాలిపటాన్ని ఎగురవేయించారు. స్టేడియం మైదానం అంతా కలియతిరిగిన తర్వాత మంత్రి మీడియాతో మాట్లాడారు... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. పాడిపంటలతో సుభిక్షంగా ఉన్న రాష్ట్రంలో ప్రజలంతా మూడు రోజులపాటు ఎంతో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలను జరుపుకుంటున్నారని తెలిపారు. పతంగుల పండుగను సంక్రాంతి ముందు నుంచే ఎంతో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ ఏర్పడేందుకు ముందు రాష్ట్రంలో సాగు, తాగునీటి కష్టాలు ఎన్నో అనుభవించామని... రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమస్యలన్నీ సమస్య పోయి సుఖసంతోషాలతో ఉన్నామని మంత్రి తెలిపారు. విదేశీ సంస్కృతి ప్రభావం వల్ల ప్రజలు మన సంప్రదాయాలు మర్చిపోతున్నారని మంత్రి అభిప్రాయపడ్డారు. మన ఆచారాలు, మన సంస్కృతిని మనమే కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పండుగల విశిష్టతను పిల్లలకు తల్లిదండ్రులే విడమర్చి చెప్పాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, అడిషనల్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి

- ప్రజా సంఘాల నాయకులు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని ప్రజాసంఘాల నాయకులు .తెలిపారు. శనివారం దిటీపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా సిఐటియు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ దివిటిపల్లి సర్పంచ్ జరీనా బేగం హాజరై మాట్లాడుతూ పండగలో అంటే ఇంట్లోకి పరిమితమై కాకుండా నలుగురిలో కలిసి సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. సంక్రాంతి క్రీడల్లో ఉంటే ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ , ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనురాధ ,ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్, కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి విష్ణు ,ఆవాజ్ ,జిల్లా సయ్యద్ జహంగీర్ , దేటుపల్లి వార్డు మెంబర్ శ్రీనివాసులు, కళాకారులు రవిశంకర్ ,వివిధ సంఘాల నాయకులు కృష్ణ, శ్రీను,బోయ నరసింహ, పద్మలక్ష్మి ,నాగమణి, ఆసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మాదిగలను మోసం చేసిన టీఆర్ఎస్ : బొర్ర సురేష్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలను మరోసారి మోసం చేసిందని మాదిగల జేఏసీ జిల్లా అధ్యక్షులు బోరా సురేష్ ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమిటీ హాల్ రైల్వే స్టేషన్ ఏరియాలొ సమావేశంలో ఆయన మాట్లాడినారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి నుంచి మాదిగలను చిన్నచూపు చూస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం అందుకు ప్రత్యేక ఉదాహరణ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం వారు అన్నారు. నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం చేయడం, చెప్పులు కుట్టుకునే మాదిగలకు పెన్షన్ ఇవ్వకపోవడం ఇలా ఎన్నో ఉన్నాయని వారు గుర్తు చేశారు. సమావేశం లో జిల్లా మాదిగ జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాలకృష్ణ మాదిగ , తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు మెట్ట యాదయ్య , బహుజన స్టూడెంట్స్ ఇంటలెక్చుల్స్ ఫోరమ్ అధ్యక్షుడు రవి కుమార్ ,మాదిగ జేఏసీ జిల్లా నాయకులు ఎయిర్టెల్ కృష్ణ వెంకట్ రాములు ధర్మపురం జగన్ కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణలో కాంగ్రెస్ గద్దెనెక్కడం ఖాయం '



రాజాపూర్ : తెలంగా ణలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జనంపల్లి దుశ్యంత్ రెడ్డి పేర్కొన్నారు.రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ వార్డు సభ్యులు బత్తుల యాదయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. మున్ముందు జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో విస్తృతంగా గ్రామాల పర్యటన కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిగౌడ్, వెంకటేశ్, శివ, వెంకీ, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీల బలోపేతానికి కృషి

- సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాకుంటు ఒకవిజన్ ఉంది ఇప్పటి వరకు ఐక్యత ఫౌండేషన్ ట్రస్టు ద్వారా ప్రజా సేవలు అందించాను. ఇక నుండి నాకంటు ఒక విజన్ ఉంది. విజన్‌లో భాగంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశాను. ఇంకా సేవలను విస్తృతం చేయడానికి క్రియా శీల రాజకీయాలల్లో పాల్గొంటాను. తద్వారా మరింత ప్రజలకు సేవ చేసే అవకాశాలు ఉంటాయని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం నవవతెలంగాణ ప్రతినిధి బృందంతో కొద్ది సేపు ముచ్చటించారు.ఆయన మాటల్లోనే... నేను ఈ మధ్య కాలంలో ఐక్యత ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా గ్రామాల్లోకి వెళ్లినప్పుడు అనేక సమస్యలు నా దృష్టికి వచ్చాయి. ఇప్పుడు ఆ పల్లెలు పెంట కుప్పల్లా మారయన్నారు. అనేక గ్రామాలకు సీసీరోడ్లు లేక రహదారులు అస్థవ్యస్తంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా దళిత, వెనకబడిన కాలనీలో లోతట్టు ప్రాంతాలు కంప చెట్లు చెత్త చెదారంతో పెంటలుగా మారాయి. ఈదుస్థితి నుండి గ్రామాలను అభివృద్ధి పథంలోకి మళ్లించాలని కోరారు. ఇక పాఠశాలల పరిస్థితులు మరీ దారుణంగా ఉందన్నారు.మిషన్ బగీరథ పేరుతో ఇంటింటికి తాగునీరు ఇస్తున్నామని చెబుతున్న పాలకులకు పాఠశాలల దుస్థితి కనిపించడం లేదని ప్రశ్నించారు. తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంటు పెడదామన్నా..నల్ల నీళ్ల పాఠశా లలకు రావడం లేదని ఆరోపించారు. ఇంత దారుణ పరిస్థితుల్లో గ్రామాలు దర్శనమిస్తున్నాయని గుర్తుచేశారు. వెల్దండ, మాడ్గుల, తలకొండపల్లి లో దయనీయ పరిస్థితులున్నాయి. మూత్ర పాఠశాలలను నిర్వహణ గాలికి వదలిపెట్టారని తెలిపారు. మీరు రాజకీయ పార్టీలోకి వెళ్తరన్న ప్రచారం ఉంది నిజమైనా అని అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ... నేను ఇప్పటికీ రాజకీయ పార్టీలోనే ఉన్నాను. మా నాన్న మాతా గారి నుండి కాంగ్రెస్‌లోనే ఉంటూ వస్తున్నాం. నేను కొత్తగా పార్టీలో చేరేదేముంది. కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను. ఐక్యత ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం గనుక పార్టీ కండువ వేసుకుంటే బాగుండదని కాంగ్రెస్ కండువ కప్పుకోలేదు. వచ్చే కాలంలో రాజకీయ పరిణామాలను బట్టి నా రాజకీయ నిర్ణయం ఉంటుంది. మీరు ఇప్పటి వరకు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఏమిటి అనిడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ... ముఖ్యంగా ఇప్పటికే నేను 15 కోట్లతో అనేక కార్యక్రమాలు చేశాను. సీసీ రోడ్లు, విద్యాలయాలకు మౌలిక వసతులు, తాగునీరు, పోటీ పరిక్షలక సిద్ధమవుతున్న వారికి శిక్షణ ఏర్పాట్లు చేస్తున్నాను. అంబులెన్స్ కల్పించడం ద్వారా అత్యవసర సేవలను అందిస్తున్నాం. ముఖ్యంగా 13 రోజులలో 112 అత్యవసర సేవలను అంబులెన్సు ద్వారా అస్పత్రులకు చేర్చారు.నేను కండువ కప్పుకున్నా... ఐక్యత ఫౌండేషన్ సేవలు సమాంతరంగా నడుస్తూనే ఉంటాయన్నారు. ప్రజలు మరింత సహకరించి నాకు విస్తృత సేవలు అందించడానికి సహకరించాలని ఆయన కోరారు.



పల్లెల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - చిన్నంబావి పల్లెల అభివృద్ధే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిన్నమారురులో రూ. 20 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేశారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని అభివృద్ధి, సంక్షేమ పథకాలను టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకటరమణమ్మ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెఈదన్న యాదవ్, సర్పంచ్ గీరెడ్డి, జ్యోతి , తిరుమలరెడ్డి , ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఐటీయూ పట్టణ కమిటీ ఎన్నిక



నవ తెలంగాణ - కొత్తకోట
వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆధ్వర్యంలో కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా సీఐటీయూ పట్టణ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బీ నరసింహ, ఉపాధ్యక్షుడిగా రాంబాబు,కార్యదర్శిగా అశోక్,సహాయ కార్యదర్శిగాకృష్ణ, కోశాధికారిగా సాయి కుమార్, సలహాదారులుగాబాలకృష్ణ,మధులనుఎన్నుకున్నట్లు నిక్సన్ తెలిపారు. మరో 40 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ - వనపర్తి : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బ్రహ్మంగారి వీధి ప్రజలు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున భోగిమంటల కార్యక్రమంలో పాల్గొన్నారు.పండుగ సాంప్రదాయాల్లో భాగంగా ఈ కార్యక్రమంనిర్వహించినట్లు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరచారి తెలిపారు. వనపర్తి జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు నేనూ కౌన్సిలర్ బ్రహ్మచారి పరమేశ్వర చారి, సంతోష్, శ్రీనివాస్ సత్యనారాయణ, భాస్కరాచారి, వెంకట్ స్వామి, సువర్ణ, కళావతి, నారాయణమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు



నవ తెలంగాణ - ఆత్మకూర్
ఆత్మకూర్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు తమతమ ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. భార్గవినగర్లో మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ కుటుంబ సభ్యులు భోగిమంట వేశారు.ఈ సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ,మల్లేష్, ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరేశలింగం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీపీ పరామర్శ



నవ తెలంగాణ - కొత్తకోట
మండలంలోని కనిమెట్ట గ్రామానికి చెందిన మంద మల్లేష్‌ను ఎంపీపీ గుంత మౌనిక శనివారంపరామర్శించారు. ఇటీవల పొలంలో ప్రమాదశాత్తు చేయి విరిగి ఇబ్బందిపడుతున్న మంద మల్లేష్‌కు ఆర్థిక సాయం అందజేశారు. మెరుగైన వైద్యం చేయించుకోవాలని ఆయనకు సూచించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీతో పాటు నాటవెల్లి తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, కొత్తకోట పట్టణ అధ్యక్షుడు బాబురెడ్డి ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూత మన్నెంకొండ, అడ్వకేట్ కృష్ణకుమార్, నాయకులు కావలి రమేష్ శివా చారి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్,చింటూ , జమ్ములన్న, బాలస్వామి, కురుమూర్తి మేస్త్రీ , మన్నెంకొండ, వాకిడి బంద, మంద అరుణ్ ,చాపల శివ తదితరులు పాల్గొన్నారు.

' కొల్లూరు గ్రామానికే గర్వకారణం '

నవ తెలంగాణ -ఊట్కూర్
ఇటీవల ప్రకటించిన ఎంబీబీఎస్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన విద్యార్థి వెంకట సాయికృష్ణ తిమ్మప్పను 1988 ఎస్ఎస్సీ బ్యాచ్ ఊట్కూర్‌లో శనివారం ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉట్కుర్ సర్పంచ్ బ్యాచ్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే ఏదైనా సాధ్యం మని,విద్యార్థి సాధించిన ఫలితాలు వారి కుటుంబానికే కాకుండా గ్రామానికే పేరు తెస్తాయన్నారు. నేడు వెంకట సాయికృష్ణ వేసింది తొలి అడుగే కానీ సాధించాల్సింది చాలాఉందని, వైద్యో నారాయణో హరిః అన్నట్లు పవిత్రమైన వైద్య వృత్తిలో విజయవంతంగా ఎంబీబీఎస్ పూర్తి చేసి వైద్యుడిగా ఎందరికో జీవితాలు ఇవ్వాలన్నారు. ఎంతటి గమ్యం అయిన తొలి అడుగుతో మొదలైనట్లు గ్రామంలోని విద్యార్థులు వెంకట సాయికృష్ణ ప్రేరణతో అత్యున్నత స్థాయికి ఎదగాలని అందుకు మా పూర్తి సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో యం.లక్ష్మారెడ్డి, మహేష్, మొహమ్మద్ రఫీ,గోపాల్ రావు,రవి,సురేష్,నాసిర్ ఖాన్, జి.ప్రతాప్ రెడ్డి,శంకర్ రెడ్డి, ఎల్లప్ప, నర్సప్ప,జ్ఞానేశ్వర్ రావులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ల టైర్లు దగ్ధం : మూడు లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ - ఊరుకొండ
రెండు ట్రాక్టర్లకు సంబంధించిన ఇంజన్ టైర్లు, ట్రాలీ టైర్లను గుర్తు తెలియని దుండగులు నిప్పంటించి దగ్ధం చేసిన సంఘటన ఊరుకొండ మండలంలోని మాదారం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మాదారం గ్రామానికి చెందిన మేకల రాములు యాదవ్, చిప్పలపల్లి మల్లారెడ్డి అనే రైతులు తమ తమ వ్యవసాయ పొలాల వద్ద వరిపంట సాగు చేసేందుకు ట్రాక్టర్ టైర్లు విప్పి హిల్స్ బిగించుకొని వ్యవసాయ పనులు ముగించుకుని పొలం వద్ద ఉంచిన ట్రాక్టర్ టైర్లను గుర్తు తెలియని దుండగులు ఇంజన్ టైర్లు , ట్రాలీ టైర్లను వరిగడ్డి వేసి నిప్పంటించి దగ్ధం చేశారని తెలిపారు. ట్రాక్టర్ టైర్ల విలువ దాదాపు రెండు,మూడు లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఊరుకొండ మండలంలో పోలీసులురాత్రిపూట సక్రమంగా పెట్రోలింగ్ నిర్వహించకపోవడం మూలంగానే ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి అడ్డగోలుగా ఫైన్‌లు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ఇలాంటి దుర్ఘటనలు అరికట్టడంలో ఎందుకు లేదని స్థానిక ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి ఊరుకొండ మండలంలో అవాంచనీయ సంఘటనలు

నేను సైతం..!

- ముప్పైఏళ్లుగా సేవలు • జీతంలో సగం పేదవిద్యార్థులకే ..
- తాను పడ్డ ఇబ్బందులు ఏ విద్యార్థి పడొద్దు
- సేవలకు రాష్ట్ర స్థాయి అవార్డులు



నవతెలంగాణ - కందనూలు
పేద విద్యార్థులు కష్టాల్లో ఉన్నారంటే.. వెంటనే ఆయన అక్కడ వాలిపోతాడు.. విద్యార్థులు చదువుకు అవసరమైన పుస్తకాలు, దుస్తులు, ఇతర అవసరాలను తీరుస్తూ.. 30 ఏళ్లుగా పేద విద్యార్థులకు తనకు తోచిన సహాయం చేస్తూ వస్తున్నాడు బీఎస్ఎన్ఎల్ నరసింహారావు. 1984లో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగిగా చేరిన ఐదు సంవత్సరాల తర్వాత 1989 నుంచి సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం పదవీ విరమణ పొందినా కానీ తనకు శక్తి మేర సాయం చేస్తూ వస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన నరసింహరావు బాల్యమంతా కడుపేదరికంలో కొనసాగింది. చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తల్లిదండ్రులు నిరుపేదలు కావడం.. చదువుకోవాలని ఉన్నా కుటుంబ పరిస్థితుల దృష్ట్యా పెద్ద చదువులు చదవలేక పోవడం నరసింహారావుకు వెలితిగా అనిపించింది. బంధువుల సహాయంతో స్నేహితుల సాయంతో పదోతరగతి వరకు చదివి బిఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగాన్ని సాధించాడు. ఉద్యోగంలో చేరిన తర్వాత చదువు కొనసాగించారు. పేదరికం కారణంగా తాను పడినటువంటి ఇబ్బందులను ఏ విద్యార్థి పడకూడదనే ఉద్దేశంతో తన వేతనంలో నుంచి ప్రతి నెలా సగం సొమ్మును పేద విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం వెచ్చిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో దాదాపుగా ఇప్పటివరకు 2000 మంది విద్యార్థులకు ఏదో రకంగా సాయం చేస్తూ వచ్చాడు. విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, బ్యాగులు వంటివి అందించడంతోపాటు పరీక్ష ఫీజులు కట్టడం, ఇతర ఆర్థిక సమస్యలు ఉన్నా తన శక్తి మేర ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేస్తు వస్తున్నారు . వీటితో పాటు ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేరకు మౌలిక సదుపాయాలు (మంచినీటి వసతి, షెడ్లు, కుర్చీలు, బెంచీలు,) కూడా అందిస్తూ వస్తున్నాడు నరసింహారావు.

సేవలకు అవార్డులు..



తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి అవార్డులు అందించింది. బీఎస్ఎన్ఎల్ పేరుని ఇంటిపేరుగా మార్చుకొని ఎన్నో కార్యక్రమాలు చేపట్టా. వీటితో పాటు తనకు ఎంతో పట్టున్నటువంటి సైన్స్ సబ్జెక్టును స్థానిక విద్యార్థులకు ఉచితంగా బోధిస్తున్నా. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచితంగా తరగతులను నిర్వహిస్తున్నా. వీటితోపాటు విద్యార్థుల్లో ఉత్సాహం నింపేందుకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహిస్తున్నా. పేద విద్యార్థులకు కొంత సాయం చేస్తున్నా.
- నరసింహారావు, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి.



పోలీసుల ఆకస్మిక దాడి..!

నవతెలంగాణ - ఆత్మకూరు
మండలంలోని ఆరేపల్లి గ్రామ సమీపంలోని కోడిపందెల స్థావరాలపై పోలీసులు శనివారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. జిల్లా పోలీసులకు విశ్వాసనీయ సమాచారం అందించడంతో ఆకస్మిక దాడి చేసినట్లు, జిల్లా పోలీసులు దాదాపు నాలుగున్నరకు వచ్చినట్లు గ్రామస్తులు ద్వారా తెలిసింది.ఈ సమాచారం ఆత్మకూరు పోలీసులకు సాయంత్రం ఐదు గంటలకు తెలిసినట్లు స్థానిక ఎస్సై మహేష్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దాడిలో 13 మందిని అరెస్టు చేసినట్లు, రూ.20,940ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 10 కోళ్ల పట్టుకొనగా నాలుగు చనిపోయాయని, ఆరు కోళ్లు సజీవంగా ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. బైకు, కారు ,13 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

హామీలను నెరవేర్చాలి :చైర్ పర్సన్ మంగమ్మ



నవతెలంగాణ - అమరచింత
కేంద్రప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కోశాధికారి బీ వెంకటేష్ కోరారు. శనివారం అమరచింత మున్సిపాలిటీలో తెలంగాణ రైతు సంఘం నూతన సంవత్సర (ఏఐకేఎస్) క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మనాగభూషణంగౌడ్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కోశాధికారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఏ రాజు, మండల అధ్యక్షుడు రమేష్,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లాఉపాధ్యక్షులు ఎస్అజయ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, టీ రఘు, రైతు సంఘం మండల అధ్యక్షుడు డీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి జిల్లాస్థాయివాలీబాల్ పోటీలు

నవ నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో నేటి నుంచి ,16వ తేదీలలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మాస్టర్ సంఘం నిర్వాహకులు ,స్థానిక సర్పంచ్ పగడాల చిన్నయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి 25,116 రూపాయలు 20 గ్రాముల మెడలను, రెండో బహుమతి గెలుపొందిన వారికి 15,116 రూపాయలు15 గ్రాముల మెడలను, మూడో బహుమతి గెలుపొందిన జట్టుకు 10,116 రూపాయలు10 గ్రాముల మెడలను అందజేయనున్నట్టు వారు తెలిపారు.ఆటల పోటీలను తిలకించేందుకు అధిక సంఖ్యలో పాల్గొని వారు కోరారు.

బతుకు బారం..

- ఉపాధి కరువు
- కాలు విరిగి ఇంటికి పరిమితం
- దాతలు సహకారం కోసం ఎదురుచూపు



నవతెలంగాణ - ఆత్మకూరు
ఉపాధి కోసం ఉన్న ఊరును వదిలి పట్టణానికి వలసవెళ్లి పనులు చేస్తు జీవనంకొనసాగిస్తున్న తరుణంలో వీధి వక్రీకరించి ఉపాధి కోల్పోయి ఇంటికే పరిమితమై జీవనం దుర్భరంగా మారిన ఓ వ్యక్తి దీన గాథ.. ఆత్మకూరు పట్టణానికి చెందిన దశరథ హైదరాబాద్‌లో మేస్త్రీ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. 2018లో హైదరాబాద్‌లో ఓ ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు రెండస్థుల బిల్డింగ్ మీదనుంచి పడి కుడికాలు విరిగి పోయింది. దీంతో ఉపాధి కరువై ఇంటికే పరిమితం కావడంతో కుటుంబ పరిస్థితి దయనీ యంగా మారింది. ఆత్మకూరు పట్టణకేంద్రంలోని హరిజన్‌డలో నివాసముంటున్న బోరెల్లి దశరథ కుటుంబ పరిస్థితులు బాగా లేకపోవడంతో ఏడో తరగతి వరకు చదివి వదిలేశానని దశరథ తెలిపారు. నిర్మాణ పనులు చేస్తుండగా నిలబడటానికి ఏర్పాటు చేసుకునేందుకు అడ్డంగా వేసుకునే బొంగు గోవా విరగడంతో దాదాపు రెండు అంతస్థలపై నుంచి పడి కుడికాలు విరిగి పడిపోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా రెండు సంవత్సరాలు ఇంటికి పరిమితం కావడంతో పూట గడవని పరిస్థితి దాపురించడంతో చేసేది లేక ఏదో పని చేయాలని నిశ్చయించుకొని పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఏకలవ్య విగ్రహం వద్ద వీధిలో సిగరెట్లు విక్రయిస్తూ జీవన కొనసాగిస్తున్నా. భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య భవననిర్మాణ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వస్తుంది.. పిల్లలు చదువుతున్నారు. వికలాంగ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోగా వైకల్యశాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారని దశరథ పేర్కొన్నారు. లేబర్‌కార్డుకు దరఖాస్తు చేసుకొని ఉంటే ఇలాంటి సందర్భాలలో ఉపయోగపడుతుందనే విషయం తెలియక పోవడంతో ఎలాంటి సహాయ,సహకారాలు కూడా అందడంలేదని బాధ వెళ్లిబుచ్చారు. ఆయన భార్య లేబర్‌కార్డు పొందింది. దాతలు ముందుకు వచ్చి ఆర్థికసాయం అందిస్తే చిన్న డబ్బా పెట్టుకొని బతుకుతానని తెలిపారు.

సమాజ సేవలో ముందుండాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి సమాజ సేవలో వైద్యులు ముందుండాలని జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు దేవని ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వైద్య విద్యార్థులు, వైద్యుల సమ్మేళనం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కరోనా సమయంలో వైద్యులు, వైద్య సిబ్బంది చేసిన సేవలకు వెలకట్టలేమని చెప్పారు. సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిమ్స్ హైదరాబాద్ మాజీ డైరెక్టర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత, గుండె శస్త్ర చికిత్స నిపుణులు ప్రసాద్ రావు మాట్లాడుతూ మనం చేసే వృత్తి పట్ల అంకితభావంతో రోగులకు అందించే వైద్యం మీద మనసు కేంద్రీకరించినప్పుడు ఎలాంటి మానసిక ఒత్తిడి ఉండవని అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జీవీవీ వనపర్తి జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన ఇన్నోవేటివ్ కార్యక్రమాలు వైద్య విద్యార్థుల్లో స్ఫూర్తి నిస్తాయని అభినందించారు. జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని, అందుకు మనందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా వివిధ ప్రాంతాల నుంచి 40 మంది వైద్య విద్యార్థులు , వైద్యులను సన్మానించారు. వీరి తోపాటు డాక్టర్లు శ్రీలేఖ భగవంతు హరికృష్ణ విశ్వంబరు, జేవీవీ నాయకులు శ్రీనివాసులు, ఆడమ్, రవి కుమార్, ఉదయ్‌కుమార్, రఘు, రామన్‌గౌడ్, తల్లిదండ్రులు బంధువులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



ఆత్మకూరు : వివేకానంద సేవా సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో వివేకానందస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సేవా సమితి సభ్యులు కోరారు. అనంతరం మిఠాయి పంచిపెట్టారు . కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలు, మండల ప్రధాన కార్యదర్శి కోట్ల వెంకటేష్ , టీచర్ సంతోష్, మహేష్‌రెడ్డి , నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

' యువత క్రీడల్లో రాణించాలి '

నవతెలంగాణ - బిజినేపల్లి
మండలంలోని గుడ్ల నర్వ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహి ంచారు ఈ కార్యక్రమానికి బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్ హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ యువత క్రీడలలో పట్ల ఆసక్తిని పెంచుకొని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యే విధంగా తమ నైపుణ్యతను పెంచుకోవాలని సూచించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానం చేసి మొదటి బహుమతి లేట్ల నవీన్ జట్టు కు రూ.8000ల నగదు బహుమతిగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కుమారు అందజేశారు. రెండో బహుమతిని శీలం శివా జట్టుకు మునగాల వినయ్ రావు రూ. 5000లు అందజేశారు. మూడో బహుమతిని పాలెం గౌస్ జట్టుకు లేట్ల బాలస్వామి రూ.2000ల నగదు అందజేశారు. కాంగ్రెస్ యూత్ నాయకులు కొడిదల రాము కప్పును బహుమతిగా అందజేశారు. జట్లకు కార్యనిర్వహకులు లేట్ల వేణు కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు పానుగంటి రామచందర్ ప్రధాన కార్యదర్శి వట్టపు శివకృష్ణ శ్రావణ్ కుమార్ లేట్ల ప్రశాంత్ పాలమూరు అంజి , వట్టెం మహేష్ పాల్గొన్నారు.

యువత క్రీడా రంగంలో రాణించాలి : గిరిజన సంఘం.


నవతెలంగాణ- కోడేరు.
యువత క్రీడా రంగంలో రాణించాలని పెంట్లవెల్లి మండలం యంగంపల్లి తండా గ్రామాల సర్పంచులు పాత్లావత్ లచ్చిరాం నాయక్ సుగుణావత్ గోపి నాయక్ గిరిజన సంఘం కొల్లాపూర్ డివిజన్ నాయకులు పాత్లావత్ గోవిందు నాయక్ సభావత్ అశోక్ నాయక్ కేతావత్ శంకర్ నాయక్ వడిత్య గోపాల్ నాయక్ గారులు కోరారు. కోడేర్ మండలము నాగులపల్లి మరియు గుండ్యా వాల్యా నాయక్ తండా గ్రామాలలో నిర్వహించారు. మండల స్థాయి క్రికెట్ మరియు కబ్బాడి పోటిలలో పాల్గొనేందుకు కోడేర్ మండలము ఎర్రన్నబావి తండా గ్రామంలో శనివారం గ్రామ సర్పంచు పాత్లావత్ లచ్చిరాం నాయక్ వార్డు మెంబరు కేతావత్ శంకర్ నాయక్ ల నాయకత్వంలో గ్రామ యువకులకు క్రీడా సామాగ్రిలు టీ షర్టు, పాయింట్, షాట్ నిక్కర్, బ్యాట్, బాల్, టోపి తదితర వస్తువులను గ్రామ యువకులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రవిందర్ నాయక్, కిషన్ నాయక్, బాషా నాయక్, పి రవిందర్ నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు మద్దతుగా.. అఖిలపక్షం ధర్నా



నవ తెలంగాణ - కొత్తకోట
కొత్తకోట పట్టణ కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష శనివారం 3వ రోజుకు చేరింది. ఈ దీక్షా శిబిరానికి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు ప్రారంభించి 18ఏళ్లైనా నేటికి నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం అందించేందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. నిర్వాసితుల సమ స్యలపై మూడు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. దీక్ష చేస్తున్న రాచాల ఆరోగ్య బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదే ఉంటుందని పేర్కొన్నారు. కానాయపల్లిలో ప్రస్తుతం 18ఏళ్లు నిండిన యువతీ, యువకులకు ప్లాట్లు ఆర్ అండ్ ఆర్ బెనిఫిట్స్ అందించాలన్నారు. గ్రామంలో నిర్వహించిన సోషియో ఎకనామిక్ సర్వేలో గ్రామానికి చెందిన చాలా మంది లబ్ధిదారులు జాబితాలో తప్పారని...వారికి లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. పునరావాస కేంద్రంలో అర్హులందరికీ డబుల్ బెడ్ రూంఇండ్లు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలన్నారు. దీక్ష చేపట్టి మూడు రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడంతో అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టినట్లు తెలిపారు. ఈ దీక్షలో అఖిలపక్ష నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, ఎగ్గని నరసింహులు, కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్, భరత్ భూషణ్,కృష్ణ,నారాయణ, సాయిరామ్, సర్పంచ్ విశ్వ నాథం, కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి, బో యేజ్, గొల్లబాబు, బీఎస్పీ నాయకులు మాసన్న, పొలి టికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, మహీ ందర్ నాయుడు, శేఖర్‌గౌడ్, స్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
ఆదివారం 15 జనవరి 2023



నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ- కోడేరు

ప్రతియేడాది కొనసాగే ఎత్తం గట్టు జాతరకు ఎన్నో అవస్థలు ఉన్న ప్రజలకోరిక మేరకు ఎత్తం నుంచి గట్టువరకు రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. రోడ్డును పూర్తి అయినందుకు ప్రారంభానికి ఆదివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి వస్తున్నట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సూర్య రాజశేఖర్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు మండలంలోని ప్రతి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అందరూ ఆదివారం ఉదయం 10: గంటలకు వచ్చి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విజేతలకు బహుమతుల ప్రధానం



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి శ్రీవాణికి ఒకమాసం బంగారం, రెండో బహుమతి స్వప్నకు 5తులాల వెండి, మూడో బహుమతి కవితకు 2.5 తులాలవెండిని సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీశశికళశివశంకర్, ఉపసర్పంచ్ నిమ్మల మషన్న, విద్యాకమిటీ చైర్మన్‌మల్లయ్య, వార్డుసభ్యులు గడ్డికోపుల ఎల్లయ్య, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరఆచారి, మల్లేష్‌గౌడ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -తాడూర్

మండలంలోని రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరంగెలుపొందిన ఎద్దుల యజమానులకు బహుమతులు ప్రధాన ఉత్సవం చేశారు. మొదటి బహుమతి 30,16 రూపాయలు, అయిజ మండలం దేవరబండ గ్రామానికి చెందిన భాస్కర్‌గౌడకు బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ యారా రమేష్ బహుమతి ప్రధానం చేశారు. వనపర్తి జిల్లా చిన్నంబాయి మండలం పెద్దదౌడ గ్రామానికి చెందిన గోపాలకృష్ణకు రేణుక మల్లయ్య అందజేశారు. మూడో బహుమతి మానవపాడు గ్రామానికి చెందినరవీందర్‌కు అందజేశారు. కార్యక్రమంలో చింతకు రుమూర్తి, కాశీవిశ్వనాథ్, సాయిలు, శీను, మల్లేష్, రవి, వివిధగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

నేడు అంతర్ రాష్ట్ర వృషభ రాజుల బండలాగుడు పోటీలు

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 15న మండల కేంద్రంలోని హైస్కూల్‌గ్రౌండ్‌లో అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలను రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆదేర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీదండు నరసింహులు తెలిపారు. పోటీల్లో పాల్గొని గెలుపొందినవృషభరాజుల యజమానులకు మొదటి బహుమతి రూ. 50 వేలు, రెండో బహుమతి 40వేలు, మూడో బహుమతి రూ. 30వేలు, నాలుగో బహుమతి రూ. 20వేలు, ఐదో బహుమతి రూ. 10వేలు అందజేయడం జరుగుతుందని, పోటీలోపాల్గొన్న ప్రతి లెంకకు ప్రోత్సాహక బహుమతులుగా రూ. 5వేలు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ బండలాగుడుపోటీలకు మాజీమంత్రి జూపల్లికృష్ణారావు బహుమతులదాత అని వారు తెలిపారు.

రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నీ

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో 15న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు విజేందర్ రెడ్డి, శిశుపాల్ రెడ్డి,రాధకిషన్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెల్దండ మండల పరిధిలోని వాలీబాల్ క్రీడాకారులు టోర్నమెంట్‌లో పాల్గొనాలని కోరారు.

శ్రీ గోదాదేవి రంగనాథస్వామి కల్యాణోత్సవం

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్‌జిల్లా శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ధనుర్మాస వేడుకల్లో బాగంగా శ్రీగోదాదేవి రంగనాథస్వామి కల్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారికి విశేష పూజలు చేశారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. బీఆర్ ఎస్ నేత కూచుకుల్ల రాజేష్‌రెడ్డి, దిలీప్‌చారి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

- క్రికెట్ పోటీలు ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ - ఊరుకొండ

యువత క్రీడల్లో రాణించడంతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం ఏకాగ్రత పెంపొందిస్తాయని జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. శనివారం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండలంలోని జకినాలపల్లిలో అట్టహాసంగా ప్రారంభమైన జకినాలపల్లి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంట్ ప్రారంభించారు. సర్పంచ్ అనిల్‌రెడ్డి, ఎంపీటీసీ బంగారమ్మ శంకర్ బీఆర్ఎస్ యూత్ వింగ్ మండల అధ్యక్షుడు కదిరె శేఖర్ యాదవ్ గ్రామానికి సంబంధించిన పోటీలలో పాల్గొనే 7జట్లకు క్రీడాదుస్తులను అందజేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఊరుకొండ : భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఊర్కొండ పేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ అనితనాగోజి ముఖ్యఅతిథిగా విచ్చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ సిద్ధు, వార్డు సభ్యులు, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు విజేందర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సైదన్న, మల్లేష్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

16న బాచారంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్దకొత్తపల్లి మండల ఆమ్లెట్ గ్రామమైన బాచారంలో ఈనెల 16న ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఆ దేర్ల వెంకటేశ్వరెడ్డి , మాజీ ఎంపిటిసి దండు నరసింహులు ప్రకటనలో తెలిపారు. ఈ ముగ్గుల పోటీలు ఉదయం 9.00గంటలకు ప్రారంభమ వుతాయని, ఆసక్తిగల మహిళలు ముగ్గుల పోటీలో పేరును నమోదు చేసుకోవాల్సిందిగా వారు కోరారు.

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవ తెలంగాణ -కందనూలు

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఈదమ్మ గుడి దగ్గర ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత మాట్లాడుతూ.. మహిళలు నిరంతరం ఇంటి పనులకే పరిమితం కాకుండా వారి సృజనాత్మకతను బయటికి తీసుకు రావడంకోసం ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో మహిళలు అనేక వివక్షతలకు గురవుతున్నారని వాటిని మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. మహిళలు స్వయంకృషితో రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు శ్రీలక్ష్మి, సునీత, శోభ, ఈశ్వరమ్మ త్రివేణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పురపాలక కార్యాలయం
విద్యుత్ బకాయిలు రూ. 20 లక్షలు



నవతెలంగాణ -అచ్చంపేట

పురపాలక కార్యాలయం విద్యుత్ బకాయిలు రూ. 20 లక్షలు. పురపాలక అధికారులు బిల్లు చెల్లించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. హంగులు అర్భాలు తప్పా ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడం లేదు. పురపాలక జనరల్ ఫండ్‌ను ప్రతినెల ఇష్టానుసారంగా వృథాఖర్చులు చేస్తున్నారని కొందరూ కౌన్సిలర్లు బహిర్గతంగా ఆరోపిస్తున్నారు. పురపాలక పరిధిలో స్ట్రీట్ లెట్లు సంబంధించినవి 69విద్యుత్ మీటర్లు ఉన్నాయి. వీటికి సంబంధించిన బకాయిలు రూ. 12 లక్షల 76 వేల 156 రూపాయాలు ఉన్నాయి. అదేవిధంగా తాగునీరు సరఫరాచేసే బోరు మోటార్లకు 53. విద్యుత్ మీటర్లు ఉన్నాయి. వీటికి సంబంధించిన బకాయిలు రూ.10.లక్షల 61వేల 803 రూపాయలు ఉన్నాయి. పురపాలక సంఘం ఆదాయం కోసం గొర్లు, మేకలు పశువులు, సంతా ప్రతి శనివారం నిర్వహిస్తున్నారు. టెండర్ లేకుండా సిబ్బంది నిర్వహిస్తున్నారు. ప్రతినెల రూ. లక్ష రుపాయాలు ఆదాయం వస్తుంది. ఈ నిధులు ఏ బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తున్నారో వివరాలను నొటిస్ బోర్డు పైన ఉంచాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు వివిధ పన్నుల ద్వారా వచ్చిన డబ్బులను ప్రజల అవసరాలకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ అచ్చంపేట పురపాలక అధికారులు ఇష్టానుసారంగా వృథా ఖర్చుచేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

నొటిసులు ఇచ్చాం..

90 ప్రభుత్వ కార్యాలయాలకు నొటిసులు జారీ చేశాం. విద్యుత్ బకాయిలు వసులు చేయాడానికి ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొం దిస్తున్నాం. త్వరలోనే విద్యుత్ బకాయిలు వసులు చేస్తాం.

– ఆంజనేయులు, విద్యుత్ ఏఈ అచ్చంపేట

ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవం





నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని అప్పాజీపల్లిలో లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య పూజారులు కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో చేశారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి ఏడాది మా దిరిగానే ఈ సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్నిఏర్పాట్లు చేశారు. మొదటి రోజూ పూజా నిర్వహించగా రెండోరోజూ స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వారి సతీమణి మర్రి జమున స్వామివారి కల్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం గర్భాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా పట్టువస్త్రాలకు వేలం వేయడంతో కోడుపర్తికు చెందిన సర్పంచ్ ఉమాదేవి బలస్వా మి దంప తులు స్వామివారి పట్టు వస్త్రాలను దక్కించుకున్నారు. అనంత‌రం స్వామివారి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ సభ్యులు ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ ఏడాది వేలం పాట నిర్వహించారు. వేలంపాటలో 35016 ఆలయ కమిటీ సభ్యుడు బాలస్వామి, ఆయన సతీమణి సర్పంచ్ ఉమాదేవి వేలంలో పాల్గొని పట్ట వస్త్రాలను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతమ్మ దేవస్థానం కమిటీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పీఎసీఎస్ ఉపాధ్యక్షుడు రాందేవ్‌రెడ్డి, సర్పంచులు తిరుపతమ్మవేణుగోపాల్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదిరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి వ్రతాలు

తెలకపల్లి : మండల పరిధిలోని దాసుపల్లి సమీపంలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం గ్రామస్తులు భక్తులు సామూహిక వ్రతాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక అలంకరణలు చేపట్టి వేద పండితుల ఆధ్వర్యంలో వ్రతాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఈ వ్రతాలను ఆచరించడంతో బాగా పంటలు పండి గ్రామం సస్యశ్యామలమవుతుందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితుల తోపాటు భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తెలకపల్లి: దాసుపల్లిలో సామూహిక వ్రతాలు, పూజలు చేస్తున్న భక్తులు, గ్రామస్తులు

క్రీడలతో మానసిక ఉల్లాసం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ వర్మ



నవ తెలంగాణ- కొల్లాపూర్ రూరల్

మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జప్ర మైదానంలో శనివారం కబడ్డీ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి శివవర్మ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు సమాజంలో స్నేహ సంబంధాలు పెంపొదిస్తాయని, అందుకే గ్రామీణ క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. క్రీడలు కులమత బేధాలు లేకుండా, ప్రాంతాల తేడాలేకుండా అందరూ కలిసి మెలిసి ఆడతారన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాశాన్నిస్తాయని, సమాజంలో ఎటువంటి అంతరాలు లేకుండా స్నేహ సంబంధాలు పెంపొందించినందుకు క్రీడలు బాగా ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ క్రీడలు ప్రోత్సహించడం ద్వారా మట్టిలో మాణిక్యాలు వెలికి తీయవచ్చని అన్నారు. ప్రభుత్వాలు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాస్ జిల్లా నాయకులు ఎండీ సలీం, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు మహమూద్, మండల ఉపాధ్యక్షుడు బంకల సతీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి భైరవ, సీతారాంనాయక్, భాను తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని అవంచలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో 2002- 2003 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేస్తున్నారు ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది విద్యార్థులు మరియు 10 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ఐక్యత ఫౌండేషన్

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న రాఘవేందర్ రెడ్డి

నవ తెలంగాణ - వెల్దండ

గ్రామీణ క్రీడాకారులకు అండగా ఐక్యత ఫౌండేషన్ ఉంటుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పోచమ్మగడ్డ తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు శనివారం ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాఘవేందర్‌రెడ్డి హాజరయ్యారు. కబడ్డీ పోటీలలో గెలుపొందిన జట్లకు రాఘవేందర్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులకు ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు పంతులనాయక్, సర్పంచ్ వరలక్ష్మి, ఉపసర్పంచ్ లక్ష్మీ వెంకట్ రామ్, నాయకులు లక్ష్మణ్ నాయక్ , శ్రీను నాయక్ , నర్సింగ్ నాయ క్, ము న్నానాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్, రమేష్‌గౌడ్, కొండల్ యాదవ్, జగన్, చంద్రశేఖర్ రాహుల్, మహేష్ పాల్గొన్నారు.

వికలాంగ యాత్రకుడికి ఆర్థిక సహాయం

- ఎంపీటీసీ ఆర్ రమేష్



నవతెలంగాణ - తెలకపల్లి

కర్ణాటక రాష్ట్రం నుంచి శ్రీశైలం వరకు ద్విచక్రవాహనంపై వెళ్తున్న వికలాంగ యాత్రికుడికి ఆర్థిక సహాయం అందజేసినట్లు ఎంపీటీసీ ఆర్ రమేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగ యాత్రికుడు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మండల కేంద్రంలో ద్విచక్ర వాహనం పాడైపోవడంతో గమనించిన వారు ద్విచక్రవాహనం మర మ్మతుకు ఈ సహకారం అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సంతోష్, చోటేమియా, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపు ఓటములు సహజం



నవతెలంగాణ -వెల్దండ

ఆటల్లో గెలుపోటములు సహజమని చౌదర్పల్లి ఎంపీటీసీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్ అన్నారు. శనివారం పలుగు తండాలో జరుగుతున్న క్రికెట్ పోటీలను మోతిలాల్ నాయక్ తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. శుక్రవారం పలుగు తాండాలో క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయని ఆదివారంతో ముగుస్తాయని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో కలిసి మెలిసి ఆడాలని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి సంబురాలు

- అలరించిన చిన్నారుల రంగవల్లులు
- మండలంలో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో మకర సంక్రాంతి పర్వదిన వేడుకలలో భాగంగా మొదటిరోజూ భోగి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు మహిళలు తమ ఇళ్లముందు రంగురంగులతో వేసిన ముగ్గులు అలరించాయి. మండల కేంద్రంలోని సిద్ధార్థ, శాంతినికేతన్ పాఠశాలల్లో ఆసక్తిగల విద్యార్థు లకు సంక్రాంతి పర్వదిన వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థల యువజన సంఘాల ఆధ్వర్యంలో భోగిమంటలు వేసి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో చిన్నారులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ- వెల్దండ



మండల పరిధిలోని చెదుర్ పల్లి గ్రామానికి చెందిన గర్భిణి మహిళ వెన్నెల మలక్ పేట్ ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స వికటించి మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

గద్వాల. నారాయణపేట

4

ఆదివారం 15 జనవరి 2023

క్రీడలతో మానసిక ఉల్లాసం: సీఐ

నవ తెలంగాణ -ఊట్కూర్



క్రీడాలు మానసిక ఉల్లాసానికి పెంపొందిస్తాయని సీఐ సీతయ్య అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా మండల పరిధిలోని పులిమామిడిలో శనివారం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గ్రామీణస్థాయిలో నిర్వహించే ఆటపోటీల్లో పాల్గొని మంచిగా ప్రతిభ కనబరిచి రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు యువత కృషి చేయాన్నారు. యువత క్రీడలో రాణించాలన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడలో రాణించాలన్నారు. క్రీడలో రాణించి గ్రామానికి తల్లిదండ్రులకు పేరుతీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సురయ్యగౌడ్‌తోపాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ- ఊట్కూర్

మండలంలోని శనివారం మున్నూరుకాపు నూతన క్యాలెండర్‌ను పంచాయతీ సమీపంలో ఉన్న శివాలయం వద్ద సింగిల్ విండోచైర్మన్ బాల్‌రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం లక్ష్మారెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు మొట్కూర్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ పద్మావెంకటరెడ్డి, బాపురం రవికుమార్, మోట్కూర్ రాంరెడ్డి, నరసింహారెడ్డి, మున్నూరుకాపు నాయకులు అనంత్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, భీమ్‌రెడ్డి బసిరెడ్డి, గరిడి శాంతుకుమార్, దంతరపల్లిఉత్తేజ్, చామకూరసత్యపాల్, హర్షవర్ధన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

నవ తెలంగాణ -ఊట్కూర్

విద్యుదాఘాతానికి గురై ఎద్దు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ఎడవల్లిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు పశుశాఖ సిబ్బంది తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని ఎడవల్లి గ్రామానికి చెందిన నర్సా గౌడ్‌కు చెందిన ఎద్దు వేరే పొలాల్లో నీళ్లు తాగడానికి వెళ్లి ట్రాన్స్‌ఫారం తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. దాదాపు 80 వేల నష్టం మారిందని ఎద్దు యజమాని నర్సగౌడ్ పేర్కొన్నారు. పశువైద్యశాఖ అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి సమాచారం సేకరణ చేసినట్లు పశుశాఖ సిబ్బంది తెలిపారు.

రేపటి నుంచి జాతీయ క్రికెట్ క్రీడలు ప్రారంభం



నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలో ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి టీ 20జాతీయస్థాయి క్రీడాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి మురారి సోంశేఖర్‌రెడ్డి శనివార ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ క్రీడాల్లో ఇతరదేశాలనుంచి బాంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంకతోపాటు 18 రాష్ట్రల జట్లు పాల్గొంటాయని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తెలియజేశారు. భవిష్యత్ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహం అందిస్తూ జాతీయస్థాయిలో క్రీడానైపుణ్యం సంపదించే సువర్ణఅవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 15 నుంచి 22 వరకు కొనసాగా నున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు రిటైర్డ్ఇంజనీర్ శ్రీనివాసులు, దాసు, ఫూట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, వార్డు కౌన్సిలర్ త్యాగరాజు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పూలిమామిడిలో నీటి ఎద్దడి

నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోని పులిమామిడిలో నీటి ఎద్దడి ఏర్పడిందని గ్రామస్తులు వాపో తున్నారు. ముఖ్యంగా గ్రామంలోని కోటప్రాంతంలో నీటిఎద్దడి ఏర్పడడంతో ప్రజలు నీటికోసం నానా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు పేర్కొంటున్నారు. నీటికోసం కులాయి వద్ద వరుసలో కడువాలు పెట్టి దాదాపు 15.. 20 నిమిషాలు నిలబడి నీళ్లు తీసుకువచ్చిన సరిపోని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

16 పెద్ద కార్పాములలో బండలాగు పోటీలు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని పెద్ద కారుపాముల గ్రామంలో ఈనెల 16వ తేదీ సోమవారం 18వ అంతరాష్ట్ర న్యూ కేటగిరి విభాగం బండలాగు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వృషభ రాజుల యజమానులకు మొదటి బహుమతి 50వేల రూపాయలు, రెండవ బహుమతి 40 వేల రూపాయలు, మూడో బహుమతి 30 వేల రూపాయలు, నాలుగో బహుమతి 20వేల రూపాయలు ,ఐదవ బహుమతి పదివేల రూపాయలను, అలాగే పోటీలో పాల్గొన్న మిగతా ప్రతి లేంకకు ప్రోత్సాహక బహుమతులుగా 5000 రూపాయలను అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ పోటీలను తీలక్కించేందుకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

చిత్తనూర్ ఇథనైల్ కంపెనీని రద్దు చేయాలి

- వ్యతిరేకపోరాట కమిటీ కరపత్ర ఆవిష్కరణ

నవతెలంగాణ- మరికల్

మండల పరిధిలోని చిత్తనూరులో అక్రమ అనుమతులతో ఏర్పాటు చేస్తున్న చిత్తనూర్ ఇథనైల్ కంపెనీని వెంటనే రద్దు చేయాలని, కోయిల్ సాగర్ నీళ్లను ఇథనాల్ కంపెనీకి తరలించడాన్ని వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా సంతబజార్ ఉదయం 10గంటల ధర్నాలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని శనివారం కరపత్రాన్ని చిత్తనూర్ ఇథనైల్ కంపెని వ్యతిరేకపోరాట కమిటీ ఆవిష్కరించింది. రైతులు బా ధిత గ్రామప్రజలు ప్రజాస్వామిక వాదులు ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణకు ముప్పుగా వాటిల్ల బోతున్న ఈ కంపెనీ ద్వారా కంపెనీ చుట్టూ32 గ్రామాల ప్రజలకు ప్రత్యక్ష పరోక్ష పద్ధతిన తీవ్రమైన కష్టాలు వస్తాయని తెలిపారు. అంతేకాక ఉమ్మడిజిల్లా మొత్తం నీటి కాలుష్యానికి గురయ్యే ప్రమాదముందని వివరించారు. ఇథనైల్ కంపెని సృష్టించే కాలుష్యంతో వ్యవసా య దిగుబడి తగ్గిపోవడంతోపాటు తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడతాయని వారు వివరించారు. కంపెనీని రద్దు చేయాలని సంవత్సర కాలంగా రైతు లు, ప్రజలు, యువక మండలి తదితరులు విజ్ఞప్తి చేస్తున్న ప్రభుత్వం పట్టిం చుకోక పోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా వెంటనే కంపెనీ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్ర మంలో చిత్తనూరు యువకుమండలి, రైతుమండలి, పాలమూరు అధ్యయనవేదిక జిల్లా కన్వీనర్ ఎం. వెంకట్‌రాములు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి జిల్లా కన్వీనర్ జీర్గల్‌నాగేష్, ఏఐఎస్ ఎఫ్ జిల్లా నాయకులు నాగరాజు, ఏఐవైఎఫ్ నాయకులు పి.రాములు, భూ సంరక్షణ కమిటీ మండల కార్యదర్శి మల్లేష్, కార్యవర్గసభ్యులు సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, కులనిర్మూలన పోరాట సమితి ఉమ్మడిజిల్లా అధ్యక్షు డు డి చంద్రశేఖర్, ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, చిత్తనూర్, యువక మండలి సభ్యులు మురళి, మణివర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా భోగి సంబురాలు

- అలరించిన చిన్నారుల రంగవల్లులు
- మండలంలో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు





నర్వలో..

నవతెలంగాణ -నర్వ

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని రాయికోడు, రాజుపల్లి, పాతర్చెడు, ఉందెకోడు, జంగంరెడ్డి పల్లి, సీపూర్, లంకాల, రాంపూర్, పెద్ద కడ్మూర్, తదితర గ్రామాల్లో భోగి పండుగ సంబురాలు అంబారాన్నంటాయి. తెల్లవారు జామున నిద్రలేచిన ప్రజలు మంగళ స్నానాలు ఆచరించి సంప్రదాయ బద్ధంగా భోగి మంటలు వేసుకున్నారు. ఈ ఏడాదంతా భోగభాగ్యాలు అందించాలని కోరుకుంటూ వేసిన భోగి మంటలు చుట్టుచేరి చిన్నారులు,పెద్దలు సందండి చేశారు. తెల్లవారుజామునే హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాలతో నగరమంతా కోలాహలంగా మారింది. ఆడపడుచులు ఇళ్లముందు రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అందంగా ఆలకరించడంతో సంక్రాంతి శోభ సంత రించుకుంది. పండుగ వేళ సంప్రదాయ దుస్తువులలో ఆడపడుచులు మురిసిపో యారు. మండలంలోని లంకాల, ఎల్లంపల్లి, కొత్తపల్లి, బెక్కరపల్లి ఇతర గ్రామా ల్లో వివిధరకాల ఆటలపోటీల టోర్నమెంట్లను నిర్వహించి యువతను ఆకట్టుకున్నారు.

మండల ప్రజలకు పలువురు పండుగ శుభాకాంక్షలు

సంక్రాంతి పండుగ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కె జయరాములు శెట్టి, జెడ్పీటీసీ జ్యోతి, వైస్ ఎంపీపీ వీణావతి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవ తెలంగాణ- ఊట్కూర్

సంక్రాంతి పండుగలు భాగంగా శనివారం మండల పరిధిలోని చిన్నపొర్లలో భోగి మంటలుచేసి భోగి వేడుకలు ఘనంగా గ్రామస్తులు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సర్పంచ్ మాలిపటేల్ రవీందర్‌రెడ్డి, జనార్ధన్‌తోపాటు గ్రామస్తులు పా ల్గొన్నారు. అలాగే మల్లెపల్లిలో సంక్రాంతిపండుగ సందర్భంగా డ్యాన్స్‌ప్రోగ్రాం ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీలో బహుమతులు గెలుచుకున్న వారికి మొదటి బహుమతిగా మూడుతులాల వెండి, రెండోబహుమతిగా రెండు న్నరతులాల వెండి, మూడో బహుమ తిగా రెండుతులాల వెండితోపాటు బుక్స్, పెన్నులు గ్రామనాయకులు పెద్దల ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్లు నాయకులు కథలప్ప తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -ధరూర్



మండలం పరిధిలోని గోనుపాడులో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్‌టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి ప్రారం భించారు. ఎమ్మెల్యే క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందన్నారు. ప్రతి గ్రామంలో క్రీడాకారులకు అన్నిరకాల సంబంధించిన క్రీడలకు ప్రాంగణం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి యువకుడు విద్యతోపాటు క్రీడారంగం రాణించాలన్నారు. క్రీడలతో శారీరక మానసికంగా దృఢత్వం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రికెట్ క్రీడల్లో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో మంచి క్రీడా ప్రదర్శన వేయాలన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారులు సోదరుభావంతో కలిసిమెలిసి క్రీడలను ప్రదర్శించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు మాజీద్, ఎంపీటీసీ మునెన్న మల్దకల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ- ధరూర్

గద్వాల పట్టణంలోని జమ్మిచెడు మున్సిపాలిటీ పరిధిలోని నాల్గో వార్డ్‌కౌన్సిలర్ నర్సింహులు గారి కుమారుడు విష్ణు శుక్రవారం ఉదయం విద్యుత్‌షాక్‌కు గురైమృతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బీఎస్‌కేశవ్ వారి స్వగృహానికివెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. చైర్మన్ తోపాటు కౌన్సిలర్ టీ. శ్రీను, శ్రీమన్నారాయణ, కృష్ణ, జములమ్మ, ఆలయ కమిటీ చైర్మన్‌సతీష్ కుమార్, పార్టీ నాయకులు రంజిత్, మధు పాల్గొన్నారు.

కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ సమర్ధవంతంగా వ్యవహరించాలి

నవ తెలంగాణ- కృష్ణ



డ్యూటీ పోలీస్ సిబ్బంది మల్లికార్జున్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ సమర్థవంతంగా వివరించినప్పుడే బాధితులకు న్యాయం దొరుకుతుందని ఎస్సై విజయ భాస్కర్ అన్నారు. శనివారం ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూ.. కేసుల దర్యాప్తు, ప్రాసిక్యూషన్, విచారణ సమయంలో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ సమర్ధవంతంగా ఇన్వెస్టిగేషన్, ప్రాసిక్యూషన్, సమన్స్ డ్యూటీ ఆఫీసర్ మరియు కోర్టులోని వివిధ అధికారులను సమన్వయపరుస్తూ సాక్షులు మరియు నిందితులు కోర్టులో హాజరయ్యేందుకు విధులు నిర్వర్తించి తద్వారా కేసుల విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ సమర్థవంతంగా వ్యవహరించడంతో నిందితులకు సరైన రీతిలో శిక్షలు పడటానికి దోహదపడిన వారై సకాలంలో బాధితులకు న్యాయం జరిగేందుకు అస్కారవుతారన్నారు. అలాగే పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం, గౌరవం పెరగడానికి తమవంతు పాత్ర విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు

కబడ్డీ పోటీలు ప్రారంభం



ధన్వాడలో..

నవతెలంగాణ- నర్వ

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని ఎల్లంపల్లిలో శనివా రం హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామపెద్దల సహకారం తో నిర్వహిస్తున్న ఇన్విటేషన్ కబడ్డీ పోటీలను పీఎసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఎంపీటీసీ రాధమ్మ, బీఆర్ఎస్ నాయకులు దండు అయ్యప్ప ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆటల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహపూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని వైస్‌చైర్మన్ లక్ష్మణ్ క్రీడాకారులకు సూచించారు.



నర్వలో..

నవతెలంగాణ-కోడేరు

మండలంలో డీవైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నిర్వ హించిన కబడ్డీ పోటీలను సర్పంచ్ వెంకటస్వామి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేందర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వ తాలు, వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా కార్యదర్శి నరసింహ, డీవైఎ ఫ్ఐ రాష్ట్రఉపాధ్యక్షుడు శివవర్మ సీపీఎం గ్రామ కమిటీ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని కబడ్డీ పోటీలు పాతపల్లి సర్పంచ్ జి కృష్ణయ్య కబడ్డీ పోటీలను ప్రా రంభించా రు. కార్యక్రమంలో గ్రామ నాయకులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్షిరాలింగేశ్వర జాతర

కృష్ణ: మండల కేంద్రంలో క్షీరలింగేశ్వర మహా స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం సంక్రాంతి సందర్భంగా జరిగే క్షీర లింగేశ్వర జాతర మహోత్సవం ఘనంగా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. తదనంతరం వృషభలింగేశ్వర మహాస్వాములు వారు పూజలు చేసి రథాన్ని సాగించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, వివిధ రాష్ట్రాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నెల 19న స్వాములవారి పుణ్యతిథి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ఎన్ఆర్‌జీఎస్ పథకం కింద రోడ్లకు నిధులు మంజూరు

నవ తెలంగాణ- ఊట్కూర్

గ్రామాల్లో అధ్వానంగా మారిన రోడ్లకు మరమ్మతులకోసం ప్రభుత్వం ఎన్ఆర్‌జీఎస్ పథకం కింద మండలంలో ఎనిమిది బీటీరోడ్లుకోసం దాదాపు గతరెండు నెలల క్రితం ఒక్కొక్క రోడ్డుకు రూ. 10 లక్షలు మంజూరు చేసింది. వల్లంపల్లి, పగిడిమారి గ్రామాల రోడ్డు మాత్రం పనులు పూర్తిచేసినట్లు ఏపీవో ఎల్లయ్య అన్నారు. మరోపక్క మిగిలిన 7 గ్రామాలరోడ్ల పనులు మాత్రం నేటి వరకు పనులు కాకపోవడంకోసం మెరుపు నెలలవు తున్న పనులు మాత్రం ప్రారంభం కాకపోవడంపై ఆయా గ్రామల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరైన గ్రామీణరోడ్ల సంవత్సరాల కాలం నుంచి రోడ్లు గుంతల మయంగా మారి రాకపోకలకు అంతరాయంగా ఏర్పడింది. కొంతమేరకైనా ఎన్ఆర్‌జీఎస్ పథకం కింద రోడ్లకు మంజూరైన నిధులు ఖర్చుచేసి రోడ్లు బాగు చేస్తారని ఎంతో ఆశపడ్డాం. కానీ పనులు మాత్రం త్వరలో ప్రారంభం కాకపోవడంతో నిరాశ వ్యక్తమవుతుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మంజూరైన నిధులలో 60 శాతం కూలీల ద్వారా నలభైశాతం మెటీరియల్ ద్వారా పనులు పూర్తి చేయాల్సిన ఉందని సంబంధిత అధికారులు అంటున్నారు. ఇలా ఉండగా మరోపక్క పనులు చేయడానికి కూలీలు రాకపోవడంతో పనుల్లో అంతరాయంగా ఏర్పడిందని సంబంధిత ఎన్ఆర్‌జీ ఎస్అధికారులు అంటున్నారు. ఉపాధికూలీలకు అవగాహన కల్పించి పనులు ప్రారంభం చేసి రోడ్లకు మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామ ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

అన్నదానం సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ -కోడేరు

మండలంలోని ఎత్తం రామలింగేశ్వరస్వామి గట్టు వద్ద జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఎత్తం జనసేన నాయకుడు ఎండీ పాషాభాయ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాల ని కోరారు.

విజేతలకు బహుమతులు ప్రధానం

నవ తెలంగాణ- నర్వ

పండు గలు మన సంస్కృతిని యువతకు తెలియ జెప్పడంతో పాటు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జీవనశైలిని మార్చుకోవాలసిన అవసరాన్ని తెలియజేస్తాయని ఎస్ఎన్‌పాలెం ఎస్సై విక్రమ్ అన్నారు. శనివారం జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని లంకాలలో 2 కెరన్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది.ఈ పోటీలను ఎస్సై విక్రం ప్రారంభించారు. ఈ పోటీలలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా గ్రామాల్లోని యువకులు పాల్గొన్నారు. అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొని వారి వారి ప్రతిభను కనబరిచినారు.మొదటి సాదించిన బాపన్‌పల్లి విజేత మహేష్‌కు రూ. 3016/-ను బాపన్ పల్లి, రెండవ బహుమతి సాదించిన కను కుర్తి హుస్సెన్‌కి రూ. 2016 ను మూడవ బహుమతి సాదించిన బాపన్ పల్లి చంద్‌కు రూ 1016 లను మరియు గ్రాపికలను ఎస్సై చెతులమీదుగా అం దించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమా రాయిరెడ్డి, ఉప సర్పంచ్ బీసం చంద్రకళ వెంకటేష్, మాజీ సర్పంచ్ చిన్నయ్య ,శ్రీధర్ శెట్టి , గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

